







ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ అలీ, వైద్యుడు రాజీవ్‌రెడ్డి, విద్యార్థిని నృత్య ప్రదర్శన

# ఎల్వి ప్రసాద్ కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**★ వార్షికోత్సవంలో కొత్తగూడెం డీఎస్పీ అలీ**

పాల్వంచ, ఫిబ్రవరి 19: పాల్వంచ మున్సిపాలిటి పరిధిలోని నవభారత్, నవనగర్‌లో కొనసాగుతున్న ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాల 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైద్యశాల ఎఒ యు విజయ్‌కుమార్, పలువురు వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం డీఎస్పి ఎండి అలీ, పట్టణ ఎస్ఐ ముత్యం రమేష్, నవభారత్ వెంచర్స్ వైస్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస మూర్తి, హైదరాబాద్‌కు చెందిన రెటీనా స్పెషలిస్ట్ వైద్యులు రాజీవ్‌రెడ్డి, నవభారత్ సంస్థ కరెస్పాండెంట్ ఎండి అలీలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాలలో శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని అన్ని కంటి వైద్యశాలల కంటే ఎల్వి ప్రసాద్ కంటి వైద్యశాలలో అతితక్కువ డబ్బులతో వైద్య సేవలు చేయడం ఆనందదాయకమన్నారు. ఈ ఆసుపత్రిలో అనేక మందికి మెరుగైన కంటి శస్త్ర చికిత్సలు చేసి పలువురి మన్ననలు పొందారని, ఇదే స్ఫూర్తితో వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం నవభారత్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. పలువురు విద్యార్థులకు తగిన బహుమతులను అందజేసారు. వైద్యులు రుషిల్ కుమార్, విశాల్, ముఖేష్, తనూజా, జయంతి, చంద్రప్రకాష్‌లతో పాటు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.




అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

# ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలి




కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ ఎస్ఎం అలీ




ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

**పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పాల్వంచ పట్టణ పరిధిలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలను మారుమూల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అలీ సూచించారు. ఆసుపత్రి 8వ వార్షికోత్సవం వేడుకలను మంగళవారం మేనేజర్ విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని డీఎస్పీ అలీ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆసుపత్రిలో తొలిసారిగా తీసుకొచ్చిన రెటీనా శస్త్రచికిత్సలకు సంబంధించిన యంత్రాన్ని రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గిరిజన, పేదలకు ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అనంతరం సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నవభారత్ సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, సీఎస్ఆర్ పాలసీ సీఈవో అలీ, ఎస్సై ముత్యం రమేశ్, హైదరాబాద్ కంటి నిపుణులు రాజీవ్‌రెడ్డి, ముఖేశ్ తనూజ, నరేశ్‌రావు, రుషీల్‌కుమార్, విశాల్, జయంతి పాల్గొన్నారు.


ఈనాడు దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8008535349 8008346595
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008510764
ఈనాడు టో ఉచిత ఫోన్ చే

# ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు గొప్పవి..

- కొత్తగూడెం డీఎస్పీ ఎస్ఎం. అలీ
- ఘనంగా 8వ వార్షికోత్సవం
- అలరించిన చిన్నారుల నృత్యాలు



మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ అలీ



చిన్నారుల నృత్య ప్రదర్శన దృశ్యం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 19:** స్థానిక నవభారత్ వారి సౌజన్యంతో ఈ ప్రాంత వాసులకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు అందిస్తున్న కంటి వైద్య సేవలు గొప్పవని కొత్తగూడెం డీఎస్పీ ఎస్ఎం. అలీ అన్నారు. మంగళవారం నిర్వహించిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి 8వ వార్షికోత్సవానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కీలకమైన కంటి వైద్యంతో ఆసుపత్రి వైద్య నిపుణులు ఎందరికో వెలుగులు ప్రసాదిస్తున్నారని, అభినందించారు. అత్యాధునిక వైద్య పరికరాలతో నిత్యం వైద్య సేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రి సేవలను మరో 10 సెంటర్ల ద్వారా ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడం అదృష్టమని, ఈ సేవలను జిల్లా ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవభారత్ వైస్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, నవభారత్ ఎండీ అలీ, పట్టణ ఎస్ఐ ముత్యం రమేష్, రెటినా స్పెషలిస్ట్ (హైదరాబాద్) డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ ముఖేష్ తనూజా (కార్నియా స్పెషలిస్టు), నరేష్‌రావు, డాక్టర్ రషీల్‌కుమార్, డాక్టర్లు విశాల్, చంద్రప్రకాశ్ పాల్గొన్నారు. అనంతరం నవభారతర్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపద, భరతనాట్య, ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# యల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం

## 8వ వార్షికోత్సవ వేడుకల్లో కొత్తగూడెం డిఎస్పి అలీ

**పాల్వంచ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** స్థానిక నవభారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యల్వి ప్ర సాద్ కంటి ఆసుపత్రి 8వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆసుపత్రి అవరణలో ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకల్లో కొత్తగూడెం డీఎస్పీ అలీ ముఖ్య అతిదిగా పాల్గొగా విశిష్ట అతిదులుగా నవభార త్ వైస్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసమూర్తి, మహ్మద్ అలీ, పట్టణ ఎస్ఐ ముత్యం రమేష్, హైదరాబాద్‌కు చెం దిన రెటీనా స్పెషలిస్ట్ డా. రాజీవ్‌రెడ్డి, డా. ముఖేష్‌తనుజా (కార్నియా స్పెషలిస్ట్), నరేష్‌రావు, డా. రుషీల్‌కుమార్, డా. విశాల్, డా. జయంతి, డా. చంద్రప్రకాష్‌లు పాల్గొని తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా రెటీనాకు సంబందించి నూతనంగా ప్రవేశపెట్టిన ఐహోయల్ మాష్టార్ బి.స్కాన్ మిషన్‌ను అతిదులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ అలీ మాట్లాడుతూ.. పట్టణంలోని నవభారత్ ఆద్వర్యంలో నిర్వ హించబడుతున్న యల్వి ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీ యమైనవని కోనియాడారు. సేవలను మరింతగా విస్త రింపచేసి ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించాలని సూచించారు. అనంతరం డా. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. కంటికి సంబందిం చిన అన్ని శస్త్రచికిత్సలు యల్వి ప్రసాద్ కంటి ఆనుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తాము అందిస్తున్న సేవలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రి పరిపాలనాధికారి యు. విజయ్‌కుమార్ మాట్లా డుతూ.. 8 సంవత్సరాల అభివృద్ధి గురించి వివరిం చారు. భవిష్యత్‌లో సైతం మెరుగైన వైద్య సేవలు భద్రాద్రి కొత్తగూడెం ప్రజలం దరకీ అందేలా చూస్తామని హామినిచ్చారు. వార్షికోత్సవం సందర్భంగా నవభారత్ పాఠశాల విద్యార్ధిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు పలువురిని అలరింపచేశాయి. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిఎస్పీ అలీ

# ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి సేవలు ప్రశంసనీయం




మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ అలీ

## కొత్తగూడెం డీఎస్పీ అలీ

**పాల్వంచ:** కంటి సమస్యలను పరిష్కరించడంలో ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్స్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొత్తగూడెం డీఎస్పీ ఎం.అలీ, నవభారత్ వెంచర్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక నవభారత్ వెంచర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెటీనాకి సంబంధించిన ఐవోఎల్ మాస్టర్, బి.స్కాన్ మిషన్‌లను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. అనంతరం నవభారత్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యాక్రమాలు అలరించాయి. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యు.విజయ్ కుమార్, నవభారత్ ఛీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఎండి.అలీ, రెటీనా స్పెషలిస్ట్(హైదరాబాద్) డాక్టర్ రాజీవ్ రెడ్డి, కార్నియా స్పెషలిస్ట్ డాక్టర్లు ముఖేష్ తనూజా, నరేష్ రావు, రుషీల్ కుమార్, విశాల్, జయంతి, చంద్రప్రకాష్, పట్టణ ఎస్ఐ ముత్యం రమేష్ తదితరులు పాల్గొన్నారు.